

మీడియేషన్ ఫర్ ది నేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

'మీడియేషన్ ఫర్ ది నేషన్' అనే అంశంపై ఈనెల 10 నుంచి 16 వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక కోర్ట్ ఆవరణ నుంచి వినాయక గుడి వరకు జూనియర్ సివిల్ జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. తద్వారా సమయంతో పాటు ధనం వృథా కాదన్నారు. ఈ మధ్యవర్తిత్వ పరిధిలోకి సివిల్, క్రిమినల్ కేసులు అన్నీ వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీలో మాట్లాడుతున్న జడ్జి ప్రవీణ్ కుమార్

పర్యాటకం అభివృద్ధికి చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో పర్యాట రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. దిండి, ఆత్రేయపురం, అంత ర్వేది బీచ్ అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఆరు పాయింట్లు గుర్తించి టెండర్లు పిలిచామని తెలిపారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పర్యాటక రంగ అభివృద్ధి అధికారులు, ఆరు బోటింగ్ పాయింట్లకు సంబంధించిన ఏజెన్సీల ప్రతినిధు లతో జిల్లా కలెక్టర్ సమా వేశం నిర్వహించి ఇటీవల రూపొందించి సమర్పిం చిన సమగ్ర ప్రతిపాదనల పై సమీక్షించారు వశిష్ట గోదావరి నది బంగాళా ఖాతంలో కలిసే ప్రత్యేక మైన నదీముఖ ద్వారం వద్ద బోటింగ్ స్పోర్ట్స్ నిర్వ హించడం ద్వారా పర్యా టకపరంగా ఆదాయాన్ని గణనీయంగా ఆర్జించేందు కు అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. అంత ర్వేది ఏటా వేలాది మంది యాత్రికులను ఆకర్షిస్తుం దని అయితే, పర్యాటక మౌలిక సదుపాయాలు ఇంతవరకు అభివృద్ధి చెందలేదన్నారు.గౌతమి గోదావరి, వశిష్ట గోదావరి నదుల శాఖలు కాటన్ బ్యారేజీ వద్ద ఉద్భవించి కోనసీమ జిల్లా గుండా ప్రవహించి చివరకు బంగాళాఖాతం సముద్రం లోనికి ప్రవేశిస్తున్నాయన్నారు. కాటన్ బ్యారేజీ భాగంలోని బొబ్బర్లంక హెడ్ లాక్‌ల నుంచి ప్రారంభమై ప్రధాన కాలువ బొబ్బర్లంక నుంచి ఆత్రేయ పురం మండలంలోని లొల్ల వరకు దాదాపు 13 కి.మీ పొడవునా ప్రవహిస్తుంద న్నారు. గొప్ప దృశ్యాలతో కూడిన అద్భుతమైన ప్రదేశం లొల్ల లాకులకు అత్యంత సమీ పంలో ఉన్న ప్రతిష్టాత్మక మైన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శించి ప్రకృతిని ఆస్వాదిస్తార న్నారు. ప్రాజెక్ట్ మొత్తంగా పరిశ్రమ యొక్క పరిధి, సాధ్యతను మరియు ప్రధానంగా ఆర్థిక, సాంకేతి క మరియు మార్కెట్ విలు వలను భూ సేకరణ అంచ నాలను గుర్తించే దుకు ఈనెల 18వ తేదీన క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక-ఆర్థిక ప్రభావాన్ని విచారిస్తామన్నారు. సుందరమైన కోనసీమ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాన్ని త్వరితగతిన ఏర్పాటుకు అంతర్వేది బోటింగ్ సర్వీసెస్ దోహద పడుతుందన్నారు. పర్యాటకం కోసం 50 సీట్ల ప్యాసింజర్ బోట్ సర్వీస్ వంటి వివిధ రకాల రైడ్‌లు ఉన్నాయ న్నారు. దిండిలో వత్తిపరం గా నిర్వహించబడే బోటింగ్ వాటర్ స్పోర్ట్స్ హబ్‌ను స్థాపించ డానికి మూడు ఏజెన్సీలు ఆరు పాయింట్ల లలో అభివృద్ధికి సిద్ధమ య్యాయన్నారు. కార్యక్రమంలో జెసిట టి.నిషాంతి, పర్యాటక శాఖ ఆర్డీ పవన్ కుమార్, బోటింగ్ అధికారి గంగ బాబు, జిల్లా పర్యాటక అధికారి అన్వర్ ఏజెన్సీలు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈదరపల్లి వంతెన అభివద్ధికి కార్యాచరణ

ఈదరపల్లి వంతెన ఎగువన దిగువన ఉన్న జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవా రం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ ఆర్అండ్‌బి, రెవెన్యూ, ఎపిఇడిసిఎల్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆధునికీకరించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువ జంక్షన్లను అమ్ముడ మున్సిపల్ శాఖల సమన్వయంతో సుంద రీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎగువ దిగువ జంక్షన్లో అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మ్యాప్ ఆధారంగా పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా సుందరీ కరణ పనులను పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె. మాధవి, ఎపిఇడిసిఎల్ ఎస్ఇ రాజకుమారి, ఆర్అండ్‌బి ఎస్ఇ రాము తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు సకాలంలో అందించాలి

ఆయకట్టులో స్థిరీకరించ బడిన ప్రతి ఎకరాకు సాగు నీరు సకాలంలో అందించే దిశగా జల వనరులు వ్యవసాయ రెవెన్యూ అధికారులు పూర్తి భాగస్వామ్యం వహించా లని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, వ్యవసాయ జల వనరుల శాఖ అధికారుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి సరఫరా స్థితిగతులపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జలవనరులు ఇంజనీర్లు డ్రైనేజీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి

ఎంఎల్‌సీ సుబ్బరాజుకు మున్సిపల్ కార్మికుల వినతిపత్రం అందజేత


ఎంఎల్‌సి సుబ్బరాజుకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె నాల్గవ రోజైన మంగళవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్‌సి దాట్ల సుబ్బరాజు ను కలిసి కార్మికులు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ.నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, షరతులు లేకుండా ఇంజినీరింగ్, పారిశుద్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వేసవిలోగా అమలు చేయాలని కోరారు. డిమాండ్ల పై సానుకూలంగా స్పందించిన ఎంఎల్‌సి సుబ్బరాజు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ నిచ్చారు. ఈ సమ్మెకు సకిలే సూర్యనారాయణ, వీళ్ల విరా స్వామి నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఎం.శ్రీని వాసరావు, ఎస్.అజయ్‌కుమార్, ఎస్.అరుణ్‌కుమార్, జి.రమేష్, శ్రీనివాసరావు, వై.వి.రమణ, ఎ.సత్తిబాబు, వై. ప్రసాద్, ఎస్.రామరాజు, జి.వెంకటేశ్వరరావు, కె.శివ, కె.గోవిందు, కె.శరత్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలర్ట్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ బి.నాగార్జున పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిఎంసి బాలయోగి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం అలర్ట్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్.పరిమళ అధ్యక్షతన విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అలర్ట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందక రైతుల అవస్థ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఎస్.కొత్తపల్లి పంట కాలువకు పూర్తిస్థాయిలో నీరందక పోవడంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామానికి చెందిన రైతులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పంట కాలువ వద్ద కాలువ దుస్థితిని వివరిస్తూ ఆందోళన చేపట్టారు. పంట కాలువ పరిస్థితిని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. పంట కాలువపై పదివేల మంది జనాభా కలిగిన గ్రామంలో సుమారు 11 కుటుం బాలు నీటి కోసం ఆధారపడి ఉన్నాయన్నారు. అలాగే సుమారు 2 వేల ఎకరాలు సాగు జరుగుతోందన్నారు. పంట కాలువకు నీరు విడుదల చేయకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులకు స్పందించి పంట కాలువకు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు కడియం సందీప్, రుద్రరాజు శ్రీను రాజు, ఓలేటి దుర్గాప్రసాద్, నాని బాబు, చిలకలపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల వద్ద ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం పురపాలక సంఘ పరిధిలోని బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయానికి సంబంధించి మంగళవారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. కమిషనర్ వి. నిర్మల్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ పారిశుధ్య విభాగం ఈ చర్యలు చేపట్టింది. నివాసితుల సమస్యలను తెలుసుకొని త్వరితంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారుల బృందం హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో ఎఇ కె.వెంకటేష్, టిడ్కో స్పెషలిస్ట్ డాక్టర్ డి.లలిత, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రిలు పాల్గొన్నారు.

ముంపు బెడద లేకుండా చర్యలు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ముంపు నీరు బెడద లేకుండా రైతుల ప్రయోజనార్థం డ్రెయిన్ల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. పూడిక తొలగించి ఆధునీకరించనున్న గొరగనమూడి డ్రెయిన్ పనులను కూనవరంలో మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డిసి చైర్మన్ దంగేటి చిట్టిబాబు, సాగునీటి సంఘాల అధ్యక్షులు నల్లా సత్యనారాయణ, బండారు వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ,మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిఎస్ స్కూల్ యాజమాన్యానికి అభినందన

ప్రజాశక్తి - మండపేట

ప్రజాస్వామ్య దేశం లో ఎన్నికలు జరిగే విధానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పిస్తున్న ఎంపిఎస్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలని మండపేట మండల విద్యా శాఖాధికారులు నాయుడు రామచంద్రరావు, చింతా వెంకట సోమిరెడ్డి అన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల తరహాలో స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఎన్నికల్లో విజేతలకు వారు అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు మాట్లాడారు. ఎన్నికల్లో విజేతలచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నరేంద్రపురంలోని అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలు చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిహెచ్.ప్రభాకర్ డిమాండ్ చేశారు. తానేలంక పంచాయతీ పరిధిలోని బాలికల గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థినులకు మంగళవారం జరిగిన కౌన్సెలింగ్‌కు హాజరైన జిల్లా సమన్వయ అధికారిని (డిసిఒ) శైలజకు నరేంద్రపురం పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ప్రభాకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఎం. వి. సూర్జం తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కూటమి సర్కారు కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎంఎల్ ఎకు కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, అధ్యాపకులు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం వారంతా వాడపాలెంలోని ఎంఎల్ఎ సత్యానందరావు స్వగృహానికి వెళ్లి అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారానికి ఆయన కృషి వేస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారులు ఈ నెల 14న కళాశాల పాత భవనాలను పరిశీలించి పూర్తిగా తొలగించాలని గత నివేదికను సమర్థిస్తూ మరో మారు నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు ప్రిన్సిపల్ సురేష్‌రెడ్డి తెలిపారు. అలాగే నూతన కళాశాల భవనం నిర్మితమయ్యే వరకు ప్రస్తుతం జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఎంఎల్ఎ సత్యానందరావు కృషితో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కళాశాలలో ప్రస్తుతం ఉన్న ఆధునిక నిర్మాణాలకు జతగా మరో నాలుగు తరగతి గదుల నిర్మాణంతో పాటు కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సైతం అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.


ఎంఎల్ఎ బండారుతో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, తదితరులు

పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో లోవోల్టేజ్‌కు చెక్

ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు


నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకే రాజోలు విద్యుత్ సబ్ స్టేషన్లో పవర్ ట్రాన్స్ ఫార్మార్ ను ఏర్పాటు చేసినట్లు రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. మంగళవారం రాజోలు లో రూ.1.14 కోట్లతో ఏర్పాటు చేసిన 8ఎంవిఎ పవర్ ట్రాన్స్ ఫార్మార్ ను ఎంఎల్ఎ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతు సూదీర్ఘ కాలంకా లో వోల్టేజ్ సమస్యతో ఉన్న రాజోలు నియోజకవర్గానికి నూతన పవర్ ట్రాన్స్ ఫార్మార్ ఏర్పాటుతో సమస్య తొలగనుందన్నారు. దీనివల్ల పలుచోట్ల ట్రాన్స్ ఫార్మర్ ల మీద అధిక లోడు తగ్గడంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందన్నారు. ప్రజలు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరం, నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుడిమూల, గుడిమెళ్లంక, శంకరగుప్తం గ్రామాలలో మూడు 33 కెవి సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనువాస్, స్థానిక సర్పంచ్ రేవు జ్యోతి, జనసేన నాయుకులు దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి,సూరిశెట్టి శ్రీను,కాట్న రాజు, కోళ్ల బాబీ,టిడిపి నాయుకులు మోకా పార్వతీ, చాగంటి స్వామి, పామర్తి రమణ, అడబల విజయ్ పలువురు పాల్గొన్నారు.


పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఎ దేవవరప్రసాద్ తదితరులు

భట్నవిల్లి సొసైటీ అధ్యక్షునిగా వెంకట్రావు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

భట్నవిల్లి సొసైటీ అధ్యక్షులుగా నామాడి వెంకట్రావు మంగళవారం ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అమలాపురం ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట్రావుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికీ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు అధికారి జయ వెంకటలక్ష్మి, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, దంతులూరి వాసురాజు, మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు,గ్రామ కమిటీ అధ్యక్షులు మండలిక సుబ్రహ్మణ్య శర్మ, ప్రధాన కార్యదర్శి నామాడి తారక్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నామాడి వెంకట్రావును అభినందిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

అందరి సమన్వయంతోనే మండలాభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతోనే మండలాభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపిడిఒ ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు ప్రజా ప్రతినిధుల మధ్య వాడివేడిగా సాగింది. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. వారు మాట్లాడుతూ, అధికారులు అవవద్ది పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిం చే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని తప్పుబట్టారు. స్థానిక ఆసుపత్రిలోని రోగులను ప్రతి చిన్న రుగ్మతకు వేరే ఆసుపత్రికి రిఫర్ చేయడం సరైన విధానం కాదని ప్రజా ప్రతినిధులు అన్నారు. అనంతరం ఇటీవల డిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మెర్ల గోపాలస్వామిని ఎంపిడిఒ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ఎ.రాజు



లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.12.93 లక్షల చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న అనేకమందికి ప్రాణాలు నిలిచేలా రూ.కోట్లు సిఎం సహాయ నిధి నుంచి వెచ్చించి ఆర్థిక సహాయం అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెరుగైన వైద్య చికిత్సలు పొంది సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు. కష్టకాలంలో ఉన్న తమకు సిఎం సహాయ నిధి ద్వారా సాయం అందిచిన మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు ఉన్నారు.


మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక సిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందు చర్యలు చేపడతామని సూపరింటెండెంట్ ఎం.శివశంకర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఆయన వైద్యులతో సమీక్షలో మాట్లాడారు. సుమారు రూ.ఆరు కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. ఆస్పత్రిలో వైద్యారోగ్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. ఈనెలాఖరు నాటికి ఎక్స్ రే యూనిట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే ఎన్‌టి ఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు శస్త్రచికిత్స సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో డ్రెయినేజీ సమస్య ఉందన్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడగా పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. అందుబాటులో ఉన్న వైద్యులు ప్రసూతి వైద్య నిపుణులు కె.స్వర్ణలత, జనరల్ సర్జన్ సిహెచ్.ప్రసన్న, పీడియాట్రిషన్ ఎన్.అభిలాష్, డెంటల్ నిపుణులు పి.హిమబిందు, అనస్తీసియా నిపుణులు సుభాషిని, జనరల్ వైద్యులుగా డి.శిరీష, కె .సుష్మితలు ఉన్నారన్నారు. వీరందరి సేవలతో పాటు నేను కూడా ప్రత్యేక ఒపి చూస్తున్నట్లు మండల ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.


సిహెచ్‌సి సూపరింటెండెంట్ శివశంకర్

కార్టూ'నిజం'



20న ఎంసి పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం ఈనెల 20న చేయనుంది. ఈ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేసుకునేందుకు స్థల నిర్ధారణను నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, కూటమి నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఇందులో స్థానిక ఎంసి కార్యాలయంతోపాటు, మెయిన్ రోడ్ లోని ఆర్ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్ ను పరిశీలించి ఏర్పాట్లపై పలువురు నాయకులు సూచనలు సలహాలను స్వీకరించారు. ఎంసి ఛైర్‌పర్సన్‌గా మడికికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి నియమితులైన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావుతో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక దుమ్ముగూడెంలో నిర్మించబోయే డ్రెయినేజీ పనుల కు మంగళవారం గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లా డుతూ సుమారు రూ.15లక్షల గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రెయినేజీ నిర్మిస్తారన్నారు. త్వరితగతిన దీనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆమె తో పాటు శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు మాడా మాధవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మాడ దుర్గా ప్రసాద్, ఎంపిటిసి సభ్యురాలు జానకి లక్ష్మి, జీవరత్నం, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న బండారులంక సర్పంచ్ తదితరులు


మహిళ పోలీసులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆలమూరు ఎస్ఐ జి.నరేష్

విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దు

ప్రజాశక్తి - ఆలమూరు

మనకు ఏ ప్రాంతానికి ఉద్యోగ బదిలీ జరిగినప్పటికీ విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని ఆలమూరు ఎస్ఐ జి.నరేష్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మహిళా పోలీసులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సచివాలయాల వారీగా గుర్తించిన సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యకు ఒక పరిష్కార మార్గం ఉంటుందన్నారు. అది మీ పరిధిలో పరిష్కారం కానప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరచి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఏదైనా సందర్భంలో ఒక సమస్యను పరిష్కరించినప్పుడు ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం మంచి పద్ధతన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనుకుంటే వారికి వీలైనంత దగ్గరగా ఉంటే త్వరగా శోధించవచ్చు అన్నారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రయివేటు బస్సు ఢీకొని మంగళవారం వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్‌ఐ కెవి.రమణారెడ్డి తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధి గోపాలపురం అగ్రికల్చర్ ఔట్ పోస్ట్ వద్దగల గ్రామానికి చెందిన అవిడి సత్తియదవ(51) అతని స్నేహితుడు అత్రిలి యేసుబాబు పని ముగించుకుని మోటార్‌సైకిల్ ఇంటికి వస్తున్నారు. వెనుక వస్తున్న ప్రయివేటు టూరిస్ట్ బస్సు ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే సత్తియదవ చనిపోయినట్లు తెలిపారు. మరొక వ్యక్తి యేసు బాబుకు గాయాలయ్యాయి. ఇతనిని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. దీనిపై సత్తియదవ కుమారుడు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మట్టి లారీ సీజ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నారా లంక గ్రామంలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న లారీని మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం నారాయణలంకలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న లారీని కేదాలంక, కపిలేశ్వరపురం, గ్రామ రెవెన్యూ అధికారులు టి వెంకటేశ్వరరావు, ఎస్ సత్యనారాయణ, అంగర ఏ ఐ ఎస్ ఆర్ సత్య నారాయణ పట్టుకుని సీజ్ చేసి అంగర పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

అంతరాష్ట్ర స్థాయిలో ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ ఎ.కృష్ణభగవాన్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. సామర్లకోట కొత్త వంతెన వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతను కంచర్ల మోహన్‌రావు అలియాస్ మోహన్ అనే అంతర్ జిల్లాల దొంగగా గుర్తించామని తెలిపారు. అతని వద్ద నుంచి ఇప్పటికే జరిగిన నాలుగు దొంగతనాలకు సంబంధించిన సుమారు 50 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండిని రికవరీ చేశామన్నారు. అనంతరం మోహన్‌ను కాకినాడ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు ప్రజలు ఇంటి నుంచి బయలుదేరే ముందు సమీప పోలీస్‌స్టేషన్‌కి గాని, పొరుగువారికి గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటిని సురక్షితంగా లాక్ చేయాలని సూచించారు. పోలీసు శాఖ అందజేస్తున్న లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను వినియోగించుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీస్ కంట్రోల్ రూం లేదా సమీప స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నిందుతుడిని అరెస్టు చేయడంలో కృషి చేసిన ఎస్‌ఐ రమేష్‌బాబు, ఇతర సిబ్బందిని అభినందించారు.

గంజాయి కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, సేవిస్తున్న ఐదుగురుని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ జి.శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో ఎస్‌ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి గొల్లప్రోలు శివారు నల్లం వారి లేఔట్‌లో దాడి చేయగా 4 కేజీల గంజాయిని, నలుగురు వ్యక్తులతోపాటు, ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తమ విచారణలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన మడ్డు లోకేష్ నల్లం వారి లేఅవుట్ వద్దకు గంజాయిని తెచ్చాడు. ఆ ప్రదేశంలో కాకినాడ రేచర్ల పేటకు చెందిన కడియపు ప్రేమ్‌కుమార్, పిఠాపురం మంగమ్మరావు పేటకు చెందిన దానాల మనోహర్, యు.కొత్తపల్లి మండలం మూలపేటకు చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్‌లతోపాటు, ఒక మైనర్ కలిసి కొంత గంజాయిని వారు వాడుకోవడానికి తీసుకుని, మిగిలిన గంజాయిని విక్రయించేందుకు సమానంగా పంచుకుంటుండగా వీరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్కా, చెల్లి అదృశ్యం

ప్రజాశక్తి-కడియం

కడియం గ్రామానికి చెందిన అక్కచెల్లెళ్ళు పంద్రిల్ల వీరనాగవల్లి(17),పంద్రిల్ల పద్మ ప్రియ(16) మంగళవారం ఉదయం కడియంలో ఆంజనేయ స్వామి ఆలయానికి వెళతామని ఇంటి నుంచి బయటకు వెళ్లారు. రాత్రి అయినా తిరిగి రాలేదని, వారి తండ్రి పంద్రిల్ల వెంకన్న కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బయటకు వెళ్లేటప్పుడు పంజాబీ డ్రెస్సులు ధరించి ఉన్నారని, సెల్ ఫోన్ తీసుకు వెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరి ఆచూకీ తెలిసినవారు కడియం పోలీస్ స్టేషన్ 9440796587, 9347705890 నెంబర్లకు తెలియజేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోరారు.

బాలుడు అదృశ్యం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సంత మార్కెట్‌కు చెందిన కారకు దిటి బాలు(14) అదృశ్యమయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడు గోకవరం సంత మార్కెట్ ప్రాంతంలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఆచూకీ తెలిసినవారు, 8522062114, 9866737300 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

ప్రజాశక్తి - మామిడి కుదురు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి ఎంపీలు, ఎంఎల్‌ఎలు పోరాటం చేయాలని కోరుతూ జిల్లా పోరాట సమితి అధ్యక్షులు నల్లి శ్రీనివాస్ లేఖలు రాశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు అంబేద్కర్ జీవిత చరిత్రను, రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు పై ఎంఎల్‌ఎలు మౌనం వహించడం సమాజాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని లేఖలో పేర్కొన్నారు.

మారిన రాజకీయ సమీకరణాలు

- ముమ్మిడివరం ఎంఎంసి ఛైర్మన్ జనసేనకు?
- ఎస్‌సిలకు పట్టంకట్టే అవకాశం

ప్రజాశక్తి - కాట్రేనికోన

సార్వత్రిక ఎన్నికలు పూర్తయి ఏడాది కాలం గడిచిన ప్రతిష్టాత్మకమైన మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి పలువురిని ఊరిస్తూ వస్తోంది. కూటమిలో భాగమైన జనసేన సైతం ఈ పదవిపై కన్నేసింది. ముందుగా టిడిపి ఒక వ్యక్తిని ప్రతిపాదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సర్వేలు అందుకు సానుకూలం అన్నారు. ఈ నేపథ్యంలో తొలిసారి అధికార కూటమి ప్రభుత్వం జనసేన పార్టీలో ఎస్‌సి సామాజిక వర్గం పైనే మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అతిపెద్ద నియోజకవర్గమైన ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎస్‌సి సామాజి వర్గానికి దక్కనుందనే సాంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఈ పదవి దళితులకు ఆమడ దూరంలోని ఉంది. తొలిసారి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ పదవిని జనసేన పార్టీకి దక్కనుండడంతో కూటమిలో ఉన్న ఎస్‌సి సామాజిక వర్గ నాయకులు ఆనందంలో మునిగి పోతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, వైసిపి ఎస్‌సిలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి అప్పగించి సానుకూలతను సంపాదించి చుకున్నారు. ఇదే తరహాలోనే కూటమిలో భాగస్వామి అయిన జనసేనకు ఈ పదవి కేటాయించడంతో దళిత వర్గాల్లో ఉన్న అసంతృప్తికి పుల్‌స్టాప్ పెట్టాలని కూటమి నాయకులు భావించినట్లు తెలుస్తుంది. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో దళితుల్లో దాదాపు 60 శాతం మంది ఓటర్లు కూటమి వైపే మొగ్గు చూపడం కూడా ఈ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు. ప్రధానంగా రెండు పేర్లు జనసేన నుంచి తెరమీదకు రావడం, సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల కుటుంబం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన లోని యువ నేత పేరు ప్రముఖముగా వినిపిస్తుంది. ముమ్మిడివరం నియోజకవర్గం లోని జనసేన పార్టీలో కీలకంగా ఉంటూ పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో గత ప్రభుత్వ అరాచకాలపై పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు నిర్వహించడం ఆ యువనేతకు కలిసి వచ్చి అవకాశంగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు పెద్దపీట వేయాలన్న లక్ష్యంతో పనిచేస్తుండడం దీనికి బలాన్ని చేకూరుస్తున్నాయి.



మోకా బాలప్రసాద్

అధిష్టానం నుంచి సమాచారం లేదు

ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి తనను వరిస్తుందంటూ వస్తున్నావని ఊహాగానాలు అని కాట్రేనికోన మండల జనసేన పార్టీ అధ్యక్షులు మోకా బాల ప్రసాద్ పేర్కొన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని 2019లో రాజకీయ అరంగేట్రం చేశానన్నారు. తన తాత మోకా శ్రీ విష్ణు ప్రసాదరావు రెండుసార్లు ఎంఎల్ఎగా, మంత్రిగా పనిచేశారని, అప్పట్లో దళితుల్లో రాజకీయ చైతన్యం కల్పించారన్నారు. రాజకీయ నేపథ్యమున్న కుటుంబంలో ఉన్న తాను అదే తరహాలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించానని, నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తనకు పూర్తి సహకారం అందించారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే తనకు శిరోధార్యమని పేర్కొన్నారు.

స్నేహ పూర్వకంగా కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - కొత్తపేట

మధ్య వర్తిత్వం ద్వారా స్నేహపూర్వకంగా కేసులు పరిష్కారం చేసుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవడంతోపాటు సమస్య సత్వరమే పరిష్కారం అవుతాయని చైర్ పర్సన్ సీనియర్ సివిల్ జడ్జి ఎ.సాయికుమారి సూచించారు. మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతల మోహన్ రావు, కె.వెంకటరెడ్డి, ఎపిపి జిపి.నాయుడు, ఎజిపి.బండారు రామకృష్ణ, బార్ సెక్రెటరీ ఎటి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** మధ్యవర్తిత్వంతో పరిష్కారం శాశ్వత పరిష్కారం అని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ కమిటీ ఛైర్మన్ ప్రమీలాదేవి అన్నారు. మంగళవారం కోర్టు ఛాంబర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. **ముమ్మిడివరం:** కక్షిదారులు కేసులు సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం మేలు అని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పిలుపునిచ్చారు.నగర పంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేసిన ర్యాలీ ని ఆయన ప్రారంభించారు కార్యక్రమంలో న్యాయ వాదులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గన్నవరపు శ్రీనివాసరావు

వైసిపి మండల స్థాయి సమావేశం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలం లోని తొత్తరముడి లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీపై వైసిపి మండల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు మెడిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్న తీరును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు పెనుమాత్స చిట్టి రాజు, పాముల రాజేశ్వరి దేవి, వాసంశెట్టి తాతాజీ,చెల్ల రామారావు, కామన కష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో యువ నైపుణ్య దినోత్సవం

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ ట్రైనర్ ఎన్.రాము, ఆటోమోటివ్ ట్రైనర్ వై.వెంకటేష్ అగ్రికల్చర్ ట్రైనర్ కుమారి ఎల్.కమల ప్రియ, ఉపాధ్యాయులు వై.ఫణి కుమార్, జి.సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి ఆధార్ శిబిరాలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్ ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాట్రేనికోన ఎంపిడిఒ ఎస్ వెంకట చలం కోరారు. ఈనెల 16 నుంచి 18 వ తేదీ వరకు రెండు రోజులు పాటు అలాగే 22 నుండి 25 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 16 నుండి 24 వరకు పల్లంకుర్రు, కాట్రేనికోన, చెయ్యేరు, పెనుమళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక ఆధార్ కార్డు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎంఎల్‌ఎ కలిసిన పిఎసిఎస్ ఛైర్మన్లు

ప్రజాశక్తి - మండపేట, కపిలేశ్వరపురం

వెలగతోడు, వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఛైర్మన్ లు గా నియమితులైన వల్లూరి వీరవెంకట సత్యనారాయణ (అబ్బు), గుత్తుల శ్రీనివాసు లు మండపేట టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్ ప్రకాష్‌కు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

భట్నవిల్లి-రెడ్డిపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ గా నియమితులైన రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొలిశెట్టి జయ ప్రకాష్ కు సేవా రత్న కరాటం ప్రవీణ్ మంగళవారం అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహారావు, దొరబాబు, నల్ల సుబ్రహ్మణ్యం, నాగిరెడ్డి, సత్తిబాబు, కొలిశెట్టి విజయ్, వీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సును కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాలలో లభిస్తున్న సదుపాయాల పైన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సురేష్ బాబు, డీన్స్ డాక్టర్ టి.రవికుమార్, డాక్టర్ వై.వెంకట్, బి.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని రేషన్ దుకాణ యజమానులు వినియోగదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ సిహెచ్.విద్యాపతి పేర్కొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్‌పంపిణీ చేయాలని సూచించారు. తొత్తరముడిలో 26,28 రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి డి.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

డ్రైడే- ఫ్రైడేపై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

డ్రైడే-ఫ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు అంగర పి హెచ్ సి ఆరోగ్య వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రమైన కపిలేశ్వరపురం సత్యనారాయణపురంలో ఇటీవల మలేరియా సోకిన పాజిటివ్ కేస్ గృహాన్ని సందర్శించి కేసు ఆరోగ్య పరిస్థితిని, అందించిన వైద్య వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండపేట సబ్ యూనిట్ ఆఫీసర్లు బిషప్, వెంకటేశ్వరరావు, అంగర పిహెచ్‌సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, ఎంపిహెచ్ఎస్ నాని బాబు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి


ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి ప్రతీ శనివార వచ్చే యాత్రికులకు ఇబ్బందు లు లేకుండా సౌకర్యాలు కల్పించాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అధికారులకు సూచించారు. గత శనివారం అధిక సంఖ్యలో 70 వేలకు పైగా భక్తులు తరలి వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆర్‌డిఒ పి.శ్రీకర్, తహశీల్దార్ రాజేశ్వరరావు , ఎంపిడిఒ వెంకట రామన్, డిఇ ఉదయ్ కుమార్ ,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో మంగళవారం వాడపల్లి ఆలయ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పార్కింగ్ స్థలాలు,రోడ్లు పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో క్యూలైన్ల పెంపు, యాత్రికులకు అవసరమైన తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుపై వైద్యాధికారులకు, భద్రత తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

టిడిపి నేత బంగారానికి సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బొట్టు బంగారం పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూకపెయ్యి సందీప్, గిడ్ల అనిల్, మారే రంజిత్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



బంగారాన్ని సత్కరిస్తున్న బుల్లియ్య, సర్పంచ్ లు

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బిసిలంతా ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర నాయకులు మట్ట వీరబాబు గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఆత్రేయపురంలో బిసిలతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న జరగబోయే బిసి ఆత్మీయ సమావేశానికి తరలి రావాలన్నారు. బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

విశ్వరూప్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలాపురం రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్ ను జైలుకు పంపిస్తానని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని దళిత నాయకులు అన్నారు. చల్లపల్లి పంచాయితీ జగ్గరాజు పేటలో మంగళవారం దళిత నాయకుడు ఇసుక పట్ల రఘుబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దళిత వాలంటీరు జనిపల్లి దుర్గా ప్రసాద్ హత్య కేసులో విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్‌ను జైలుకు పంపించాడన్న కారణంతోనే సిఐ ప్రశాంత్ కుమార్ పై కక్ష కట్టి ఇటువంటి ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు బూసి బుజ్జి దొర దళిత నాయ కులు అయితాబత్తుల వెంకటేశ్వరరావు,కొల్లు పెద్ది రాజు, జనిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన ఎంఎల్‌సి ఇజ్రాయిల్

ప్రజాశక్తి - అమలాపురం

తాడేపల్లిలో వైసిపి క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం మాజీ సిఎం వైఎస్.జగన్‌ను బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్‌తో కలిపి శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. కోనసీమలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఇజ్రాయిల్‌కి జగన్ ఈ సందర్భంగా సూచించారు.

మహిళకు రూ. 20 వేల సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

షుగర్ కారణముగా కాలు తొలగించిన పాసర్లపూడి కి చెందిన మల్లవరపు దయామణికి ఫ్రెండ్స్ ఫర్ సర్వీస్ ప్రతినిధులు రూ.14,100, మన రక్షకుని సహవాసం గ్రూపు సభ్యులు రూ.6వేలు మొత్తం రూ. 20,100 సాయాన్ని మంగళవారం అందజేశారు. నివసించేందుకు ఇల్లు లేక ఆమె చర్చిలో ఉంటున్నారు. జాలెం రమేష్, చామంతి పండు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



సాయం అందిస్తున్న ఫ్రెండ్స్ పర్ సర్వీస్ గ్రూప్ సభ్యులు

నేతాజీ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల విశాఖలో ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చెముడులంక నేతాజీ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని జి.దివ్యశ్రీ కూచిపూడిలో ప్రతిభ కనబరిచి ప్రథమస్థానం కైవసం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో వివిధ సంస్థలు నిర్వహించిన ఈ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థిని దివ్యశ్రీ ప్రతిభ కనబరిచినందుకు స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ టి.అరుణ, ఇంచార్జ్ దూలం స్వామి, సిద్ధి రెడ్డి సూరిబాబు, మద్దూరి ప్రసాదు, సుంకర దుర్గ, పోలావతి, రాజశేఖర్, తదితరులు విద్యార్థి దివ్యశ్రీని మంగళవారం అభినందించారు.

మందపల్లిలో ముగిసిన బహిరంగ వేలం

ప్రజాశక్తి- కొత్తపేట

మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానానికి సంబంధించి 12 నెలల కాలానికి వివిధ రకముల సామగ్రికి టెండరు, బహిరంగ వేలంపాటలు మంగళవారం పలివెల ఉమా కొప్పేశ్వరస్వామి ఆలయం ఇఒ పివిఎస్.కామేశ్వరరావు, పర్యవేక్షణలో నిర్వహించారు. వేణుగోపాల స్వామి దేవస్థానంనకు కొత్తపేట, ఊబలంక గ్రామాలలో గల 7.72 ఎకరాల సెంట్లు మెరక భూమికి మూడు సంవత్సరముల కాలపరిమితికి వేలంపాటలు నిర్వహించారు. టెండర్లు, వేలంపాటలకు మందపల్లి ఎంపిటిసి సభ్యుడు సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, మందపల్లి మాజీ సర్పంచ్, దేవస్థానం మాజీ ఛైర్మన్ చింతం కృష్ణ, సాధు చెంచయ్య, పాటదారులు, గ్రామస్తులు పాల్గొన్నారని మందపల్లి దేవస్థానం సహాయ కమిషనరు, ఇఒ దారపురెడ్డి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- కొత్తపేట



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యానందరావు

ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రయివేటు లిమిటెడ్, జిల్లా ఉద్యానవనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మెగా మేళాకు ఎంఎల్ఎ బండారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ సర్వే ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కేజే ప్రభాకర్ రావు, వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, టిడిపి మండల అధ్యక్షుడు వీరేష్ నాయకులు కార్యకర్తలు మరియు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ

ప్రజాశక్తి - రామచంద్రపురం



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కె.గంగవరం మండల అధ్యక్షులు పెట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మోసపూరిత హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమనికి రామచంద్రపురం నియోజకవర్గం ఇంచార్జ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్, రామచంద్రపురం నియోజకవర్గం పరిశీలకులు కుడుపూడి శ్రీనివాసరావు, మండలం అధ్యక్షులు పంపన నాగమణి, సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.